తెలంగాణ తొలి ముఖ్యమంత్రికి అమ్మవారి ప్రసాదం

కేసీఆర్‌కు అమ్మవారి ప్రసాదం అందిస్తున్న ఉపాసకుడు రవిచంద్ర శర్మ

గంభీరావుపేట/ముస్తాబాద్, సెప్టెంబర్ 10: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అమ్మవారి ఉపాసకుడు రాచర్ల రవిచంద్ర శర్మ మంగళవారం అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. నాగంపేట గ్రామ వాస్తవ్యులు రవిచంద్ర శర్మ ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో కేసీఆర్‌ను కలిసి అమ్మవారి ప్రసాదంతోపాటు శాలువా అందించి ఆశీర్వదించారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు పండగ స్వరూప దేవ W/o. దేవయ్య, సంకెపల్లి గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయంలో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 696 చ॥గ॥ మరియు దీని యొక్క సర్వే నెం. 403/ఆ/2A, సంకెపల్లి గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఏలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ వ్యాజములు ఉన్నచో ఈప్రకటన వెలువడిన (7) దినములలోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని దృవీకరించబడును.

తేది: 10-09-2024 స్థలము: సిరిసిల్ల

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

'అయాచితం' మరణం సాహితీలోకానికి తీరని లోటు

అయాచితం నటేశ్వరశర్మ(ఫైల్)

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 10: వి ఖ్యాత కవి, సంస్కృతాంధ్ర పండితుడు అష్టావధాని దాశరథి పురస్కార గ్రహీత బ్రహ్మశ్రీ డాక్టర్ అయాచితం నటేశ్వర శర్మ మరణం తెలంగాణ సాహితీలోకానికి తీరని లోటని వేములవాడకు చెందిన కవు లు, రచయితలు అన్నారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డికి చెందిన నటేశ్వరశర్మకు తెలంగాణ ప్రభుత్వం గత సంవత్సరం ప్రతిష్టాత్మక దాశరథి పురస్కారంతో నటేశ్వరశర్మను ఘనంగా సన్మానించింది. ఎన్నో సత్కారాలు, మరెన్నో పురస్కారాలు అందుకున్న నటేశ్వరశర్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం హైదరాబాద్‌లో మరణించారు. వీరి మృతి పట్ల వేములవాడకు చెందిన కవులు, రచయితలు వేములవాడకు చెందిన దాశరథి పురస్కార గ్రహీత శివకుమార్, సంకేపల్లి నాగేంద్రశర్మ,శివప్రసాద్, నమిలకొండ జయంత్, మామిడిపెల్లి రాజన్న, శ్రీనివాస్,వర్ధుల ఉమామహేశ్వరశర్మ తదితరులు సంతాపం తెలిపారు.

కలెక్టరేట్ : చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల టౌన్ : చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, తదితరులు

వేములవాడ : చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, నాయకులు

చాకలి ఐలమ్మకు ఘన నివాళి

- ఘనంగా వర్ధంతి
- నివాళులర్పించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ప్రజాప్రతినిధులు

కలెక్టరేట్, సెప్టెంబర్ 10 : జిల్లాలో చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఇక్కడ సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేశ్, రాజేశ్వర్, బీసీ సంక్షేమ శాఖాధికారి రాజమనోహర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, రజక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ అని సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేశ్ అన్నారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్లలోని మార్కెట్ ఏరియా వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, జవ్వాజి విమల, సూరం పద్మ, మిట్టపెల్లి రాజమల్లు, అన్నల్‌దాస్ గణేశ్, నక్క దేవదాస్, సిరిమల్ల సత్యం, సబ్బని చంద్రకాంత్, సురేశ్, శేఖర్, పోచమల్లు తదితరులున్నారు.

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 10: సిరిసిల్ల పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో నాయకులు జిల్లా కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ఆశల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, రజక సంఘం పట్టణాధ్యక్షుడు దండు శ్రీనివాస్, కాసర్ల మహేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 10: అస్తిత్వ పోరాటాలకు చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నర్సయ్య, రజక సంఘం నాయకులు లోకుర్తి బాలమల్లు తదితరులు న్నారు.

గంభీరావుపేట, సెప్టెంబర్ 10 : మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి నేతలు, రజకులు పూలమాలలు వేసి, ఆమె సేవలను కొనియాడారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, మాజీ ఎంపీటీసీలు హమీద్, కోటయ్యగారి రాజేందర్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు గంట అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌అలీ, రజక సంఘ మండల ప్రధాన కార్యదర్శి రవి, నర్సయ్య, రాజనర్సు, బాబు తదితరులున్నారు.

చందుర్తి, సెప్టెంబర్ : చందుర్తి మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులతోపాటు మాజీ ప్రజాప్రతినిధులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు సిరికొండ శ్రీనివాస్, పులి సత్తయ్య, బత్తుల కమలాకర్, సుద్దాల నర్సయ్య, సిరికొండ మల్లయ్య,రవీందర్ రెడ్డి,గంగాధర్, రాములున్నారు.

వేములవాడ, సెప్టెంబర్ 10: వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో చాకలి ఐలమ్మ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, నాయకులు పూలమాల వేసి నివాళుర్పించారు. ఇక్కడ కౌన్సిలర్ రామచందర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ బాల్‌రెడ్డి, నాయకులు యాదగిరి ప్రసాద్‌రావు, నరాల దేవేందర్, గన్నమనేని రామారావు, వెంగల శ్రీకాంత్ గౌడ్, కర్ల శేఖర్, దేవయ్య, లిక్కిడి మహేందర్, మైలారం రాము, రజక సంఘం నాయకులున్నారు.

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 10 : మండలంలోని కందికట్కూర్ గ్రామంలో ఐలమ్మ విగ్రహానికి గ్రామ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ అమర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు కిషోర్ గౌడ్, యాస తిరుపతి, నాయకులున్నారు.

ముస్తాబాద్, సెప్టెంబర్ 1 : మండల కేంద్రంతోపాటు చిప్పలపల్లి, పోతుగల్ గ్రామాల్లో రజక సంఘాల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు గజ్జల రాజు, రజక సంఘం అధ్యక్షులు పుల్లూరు శ్రీనివాస్, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

కోనరావుపేట, సెప్టెంబర్ 10: మండలంలోని మామిడిపల్లి, కోనరావుపేట గ్రామాలతో పాటు పలు గ్రామాలలో రజక సంఘం అధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో ఉన్న ఐలమ్మ విగ్రహాలకు పూలమాల వేసి నివాళుర్పించారు. ఐలమ్మ చేసిన సేవలను పలువురు నేతలు కొనియాడారు. ఇక్కడ సంఘం అధ్యక్షుడు లోకుర్తి లింబయ్య, నేతలు పాముగారి రమేష్, రవిందర్, విమల, చారి తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 10: తంగళ్లపల్లి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. అదే విదంగా బస్వాపూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి,నివాళులు అర్పించారు.కార్యక్రమంలో పెద్దూరి తిరుపతి, జాలగం ప్రవీణ్,బూరుగుపల్లి మల్లేశం,మచ్చ శ్రీనివాస్,లింగాల భూపతి,రాపెల్లి ఆనందం, సుద్దాల శ్రీనివాస్‌గౌడ్, అలువాల లక్ష్మణ్, చుక్క శేఖర్, ప్రశాంత్, నేరెళ్ల నర్సింగం, మీరాల శ్రీనివాస్ యాదవ్, ఎండీ హమీద్, ఆసాని సత్యనారాయణరెడ్డి, పరశురాములు,బండి యుగేందర్, నాంపల్లితోపాటు నేతలున్నారు.

హెల్త్ సెంటర్ పరిశీలన

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 10: వేములవాడ మండలం రుద్రవరంలోని హెల్త్‌సబ్ సెంటర్‌ను జిల్లా టీబీ నిర్మూలనాధికారి శ్రీనివాస్ పరిశీలించారు. టీబీ నిర్మూలనే లక్ష్యంగా తీసుకునే చర్యలను వివరించారు. ఇక్కడ ఆశ కార్యకర్తలున్నారు.

ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 10: జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని 68 హెల్త్ వెల్‌నెస్ సెంటర్లతోపాటు 15 మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రైతు సొసైటీ చైర్మన్‌గా కిషన్‌రెడ్డి

కోనరావుపేట, సెప్టెంబర్ 10: మామిడిపల్లి ఆదర్శ రైతు పరస్పర సహాయ సహకార సంఘం కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా ముత్యాల కిషన్‌రెడ్డి, డైరెక్టర్లుగా పన్నాల రవీందర్‌రెడ్డి, తీపిరెడ్డి మహేందర్‌రెడ్డి, ఎల్లాల రంగారెడ్డి, తక్కళ్ల ఎల్లారెడ్డి, బుర్రబాలయ్య, తీపిరెడ్డి మల్లారెడ్డి, రెడ్డివేణి మల్లేశం, కాటిపెల్లి వేణురెడ్డి ఎన్నికయ్యారు.

అడవి పందుల దాడిలో పంట నష్టం

కోనరావుపేట, సెప్టెంబర్ 10: మర్తనపేటలో అడవి పందుల దాడిలో వరి పంట ధ్వంసమైంది. గ్రామానికి చెందిన రైతులు విజయ్‌కుమార్, ఏషా మొండయ్య, బోనాల నారాయణ పొలాల్లో రాత్రివేళ అడవి పందులు చొరబడి పంటను నాశనం చేశాయి. సుమారు నాలుగెకరాల పంట ధ్వంసమైనట్లు బాధిత రైతులు పేర్కొన్నారు. అధికారులు పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందించేలా చూడాలని కోరుతున్నారు.

యువకుడి నిజాయితీ

చందుర్తి, సెప్టెంబర్10: మెట్‌పల్లి పట్టణానికి చెందిన కిరాణా వ్యాపారి బాస నగేశ్ చందుర్తి మండల కేంద్రానికి సమీపంలో పదివేల రూపాయలు, డ్రైవింగ్ లైసెన్స్ పోగొట్టుకున్నాడు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన రేణుక హోటల్ యజమాని బుర్ర రాజుకి అవి దొరకగా వివరాలు కనుక్కొని నగేశ్‌కు దొరికిన సొమ్మును అప్పగించాడు. రాజుకు నగేశ్ కృతజ్ఞతలు తెలిపాడు.

గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 10 : వల్లంపట్ల లోని కేరళ మోడల్ స్కూల్‌లో విద్యార్థినులకు గుడ్‌టచ్ బ్యాడ్ టచ్‌పై ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ మంగళవారం అవగాహన కల్పించారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే 100కు గాని 1098కి డయల్ చేయాలని ఎస్ఐ సూచించారు. ఇక్కడ ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వెంకట్రావుపల్లెలో చోరీ

ముస్తాబాద్, సెప్టెంబర్ 10 : వెంకట్రావుపల్లెకు చెందిన పోచంపల్లి పద్మ ఇల్లు ఇటీవలి వర్షాలకు కూలడంతో తాళం వేసి రాత్రి పక్క ఇంట్లో పడుకుంటోంది. మంగళవారం ఉదయం వెళ్లి చూడగా తాళం పగలగొట్టి, వస్తువులు చిందరవందంగా పడి ఉన్నాయి. ఇంట్లోని రెండు తులాల బంగారం, 25 తులాల వెండి, పదిహేను వేల నగదు దొంగిలించినట్లు బాధితురాలు ఫిర్యాదు చేసిందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు ఎస్ఐ గణేశ్ తెలిపారు.

మోడల్ స్కూల్ టీచర్ల నిరసన

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 10: తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని మోడల్‌స్కూల్‌లో టీచర్లు గురువారం నల్లబ్యాడ్జీల ధరించి, ప్లకార్డులతో నిరసన చేశారు. వీరి నిరసనలు మంగళవారంతో 24వ రోజుకు చేరుకున్నాయి. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి వేతనాలు చెల్లించి, బదిలీలు చేపట్టాలని కోరారు. ఇక్కడ ప్రిన్సిపల్ రమేశ్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బాలరాజు, అంజయ్య, శోభారాణి, రేణుక, జ్యోతి, సరిత, ప్రభాకర్, శివకుమార్‌రెడ్డి, సత్యనారాయణ, నరేందర్‌రెడ్డి, జీశ, కవిత ఉన్నారు.

బస్వాపూర్ రెడ్డి సంఘ కార్యవర్గం

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 10: తంగళ్లపల్లి మండలం బస్వాపూర్‌లో మంగళవారం రెడ్డి సంఘం నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడుగా ఆలూరి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ముత్తంతి ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముత్తంగి హనుమంతరెడ్డి, క్యాషియర్‌గా మోహన్‌రెడ్డిలు ఎన్నికయ్యారు.ఈ సంధర్భంగా సత్తు శ్రీనివాస్‌రెడ్డి, సత్తు రాంరెడ్డి, కూర శంకర్‌రెడ్డి,ముత్తంగి సత్తిరెడ్డి, మధు రెడ్డి, రెడ్డి సంఘ సభ్యులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

గణనాథుడి నిమజ్జనం

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 10: వేములవాడ పట్టణంలోని రాజరాజేశ్వర సంస్కృత విద్యాసంస్థ విద్యార్థులు మంగళవారం గణనాథుడి నిమజ్జనం చేశారు. మంగళవారం ప్రత్యేక పూజల అనంతరం శోభాయాత్ర నిర్వహించి మూలవాగులో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ ఆవుల మల్లారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి, పర్యవేక్షకులు శ్రీనివాసశర్మ, ఉపన్యాసకులు రామకృష్ణగౌడ్, డాక్టర్ ప్రకాశ్, తిరుపతి, విద్యార్థులున్నారు.

దుప్పట్లు పంపిణీ

కోనరావుపేట, సెప్టెంబర్ 10: ధర్మారం సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు దుప్పట్లు, బెడ్‌షీట్లను డీఎస్‌డీవో విజయలక్ష్మి పంపిణీ చేశారు. విద్యార్థుల గదులను పరిశీలించారు. ఇక్కడ హాస్టల్ నిర్వాహకుడు తదితరులున్నారు.

'గురుకులం'లో సకల వసతులు కల్పించాలి

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

కోనరావుపేట, సెప్టెంబర్ 10: గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సకల వసతులను కల్పించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సూచించారు. మంగళవారం కోనరావుపేటలోని మరిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయ అవరణ, తరగతి గదులు, వంట గదిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాలుర, బాలికల డార్మీటరీ, తరగతి గదుల్లో ఏమైనా ఇబ్బందులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిమ్మపల్లిలో చేపడుతున్న బ్రిడ్జి మరమ్మతు పనులను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా సంక్షేమ శాఖాధికారి లక్ష్మీరాజం, ప్రిన్సిపాల్ ఆర్ఎస్ యాదవ్ తదితరులున్నారు.

కోనరావుపేట : మరిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాలలో వంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

సదరం శిబిరాలను సందర్శన

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 10: సిరిసిల్ల, వేములవాడలో మంగళవారం నిర్వహించిన సదరం శిబిరాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. సిరిసిల్లలోని ప్రభుత్వ ప్రధాన దవాఖానలో 49 మంది, వేములవాడ ఏరియా దవాఖానలో 33మందికి సదరం నిర్ధారణ పరీక్షలు చేసినట్లు సంబంధిత అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ రికార్డులను పరిశీలించి, వివరాలను తెలుసుకున్నారు. ఇక్కడ సిరిసిల్ల హాస్పిటల్ డిప్యూటీ సూపరింటెండెంట్ సంతోష్‌కుమార్, వేములవాడ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, తదితరులున్నారు.

మనోధైర్యంతో ముందుకెళ్లాలి

కలెక్టరేట్, సెప్టెంబర్ 10 : మానసిక సమస్యలతో బాధపడేవారు మనోధైర్యంతో ముందుకెళ్లాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నెంబర్ 14416 పోస్టర్లను ఎస్పీ అఖిల్ మహాజన్, డీఎంహెచ్‌వో వసంతరావుతో కలిసి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఆవిష్కరించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి ఆత్మహత్యల నివారణ గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఇక్కడ జిల్లా మానసిక వైద్య నిపుణుడు ప్రవీణ్ కుమార్, డాక్టర్ నయీమా జహా తదితరులున్నారు.

ప్రమాద బాధితులకు సాయం అందాలి

రోడ్డు ప్రమాద బాధితులకు గడువులోగా సాయం అందాలని కలెక్టర్ సందీ ప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం హిట్ అండ్ రన్ అంశంపై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ అఖిల్ మహాజన్, ఆయా శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాద బాధితులు, వారి కుటుంబ సభ్యులకు నిర్ణయించిన గడువులోగా రెవెన్యూ, పోలీస్ అధికారుల నివేదిక ప్రకారం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో సిరిసిల్ల, వే ములవాడ ఆర్డీవోలు రమేశ్, రాజేశ్వర్, డీఎం హెచ్ వో వసంత రావు, డీటీవో లక్ష్మణ్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఘన్ శ్యా మ్ ఓజా తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి కలెక్టర్ సన్మానం

కలెక్టరేట్, సెప్టెంబర్ 10 : సిరిసిల్లలోని కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్, ఫిజికల్ సైన్స్ టీచర్‌గా పని చేస్తున్న పాకాల శంకర్ గౌడ్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్‌ను శంకర్ గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ టీచర్‌ను సన్మానించి, విద్యార్థులకు అందిస్తున్న సేవలపై ప్రశంసించారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, సెప్టెంబర్ 10: ప్రజా ఫిర్యాదుల్లో ఎలాంటి జాప్యం ఉండకుండా తక్షణమే స్పందించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. మంగళవారం సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, మాట్లాడారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డులను పరిశీలించి, కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని పేర్కొన్నారు. ఇక్కడ డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ కృష్ణ, సిబ్బంది ఉన్నారు.

పోలీస్ స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న అఖిల్ మహాజన్

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

చందుర్తి, సెప్టెంబర్ 10: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. మంగళవారం రాత్రి కొత్తపేట, సనుగుల గ్రామాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ, యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. అనంతరం యువకులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. నకిలీ గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారు 8712656411 నంబర్‌లో జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌ను సంప్రదించవచ్చని సూచించారు. ఇక్కడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అశోక్, ఏఎస్ఐ బాబు, సిబ్బంది గ్రామస్తులు, యువకులున్నారు.

చిరుత దాడిలో గొర్రెమృతి

చందుర్తి,సెప్టెంబర్ 10:చందుర్తి మండలం లింగంపేట గ్రామం శివారులోని అటవీ ప్రాంతంలో మంగళవారం చిరుత పులి దాడిలో ఓ గొర్రె మృతి చెందింది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గొర్రెల కాపరి ధోకె రాజయ్య గొర్రెపై కొత్తకుంట సమీపంలో కర్రల బోరు వద్ద చిరుత పులి దాడి చేయడంతో మృతి చెందింది. చిరుతపుడి దాడితో పశువుల కాపర్లు, రైతులు గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

లడ్డూలు అందజేసిన మైనార్టీ యువకుడు

గంభీరావుపేట, సెప్టెంబర్ 10: మండల కేంద్రంలోని 65 వినాయక మండప నిర్వాహకులకు మంగళవారం మైనార్టీ యువకుడు ఎండీ హమీద్ లడ్డూలను అందించాడు. గంభీరావుపేట పట్టణంలోని ప్రతి వినాయకుడి మండపానికి రెండు కిలోల చొప్పున లడ్డూలను సమకూర్చాడు. ఈ సందర్భంగా మైనార్టీ యువకుడు హమీద్‌ను వినాయక మండపాల నిర్వాహకులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

అటవీ అధికారులకు నెమలి అప్పగింత

బోయినపల్లి, సెప్టెంబర్ 10 : బోయినపల్లిలో మంగళవారం ఓ రైతు వ్యవసాయ పొలం వద్ద నెమలి అస్వస్థతకు గురి కాగా రైతులు గుర్తించి అటవీశాఖ అధికారులకు ఫోన్ చేశారు. వెంటనే అటవీశాఖ అధికారులు బోయినిపల్లికి చేరుకుని నెమలిని తీసుకెళ్లి చికిత్స చేయించారు. చికిత్స అనంతరం ఫారెస్ట్‌లో వదిలిపెట్టనున్నట్లు వారు తెలిపారు. బోయినపల్లిలో వరి పొలాల్లోకి నీరు తాగేందుకు వచ్చి అస్వస్థతకు గురైనట్లు అటవీశాఖ అధికారులు అనుమానిస్తున్నారు. మెరుగైన చికిత్స అనంతరం జిల్లా అధికారుల ఆదేశాలతో ఫారెస్ట్‌లో వదిలిపెట్టనున్నట్లు వారు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 10: తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఈనెల 9న తంగళ్లపల్లి పోలీసులతోపాటు సీసీఎస్ పోల